**Publication Name: Eenadu**
**Date: 12th November 2023**
**Headline: 1900 new jobs in 4 years: CriticalRiver**
**Edition: National, All Edition Coverage**

# నాలుగేళ్లలో 1,900 కొత్త ఉద్యోగాలు

## క్రిటికల్‌రివర్

**ఈనాడు, హైదరాబాద్:** సంస్థలకు డిజిటలీకరణ సేవలు అందించే క్రిటికల్‌రివర్ తన హైదరాబాద్ కేంద్రాన్ని విస్తరించనుంది. తయారీ రంగం, ప్రభుత్వ, ఆర్థిక, లాభాపేక్ష లేని సంస్థలు, హైటెక్ సాస్ సంస్థలకూ క్రిటికల్‌రివర్ సేవలు అందిస్తుంది. అమెరికా కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థ ఇక్కడ 600 మంది ఉద్యోగులతో కేంద్రాన్ని నిర్వహిస్తోంది. రాబోయే 3-4 ఏళ్లలో ఇక్కడి నుంచి 2,500 మంది నిపుణులు పని చేస్తారని సంస్థ వ్యవస్థాపకుడు, సీఈఓ ఎం.అంజి రెడ్డి తెలిపారు. అంటే 1,900 కొత్త ఉద్యోగాలు వస్తాయన్నారు. కొత్తగా ఐటీ హబ్‌లుగా మారుతున్న నిజామాబాద్‌లాంటి ద్వితీయ శ్రేణి పట్టణాలకూ తమ సంస్థను విస్తరించే ఆలోచన ఉందన్నారు. కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్, జెన్ఏఐ, సీఆర్ఎం నైపుణ్యాలున్న వారిని తీసుకోబోతున్నట్లు తెలిపారు.

**Publication Name: Eenadu**
**Date: 12th November 2023**
**Headline: 1900 new jobs in 4 years: CriticalRiver**
**Edition: Online**



# సంక్షిప్త వార్తలు(6)

వినియోగదార్లకు 'ఇ-రసీదు జారీ' నిబంధన పాటించని వ్యాపారులకు త్వరలోనే సూచనలు పంపడాన్ని ప్రారంభిస్తామని కేంద్ర కస్టమ్స్, పరోక్ష పన్నుల బోర్డు (సీబీఐసీ) ఛైర్మన్ సంజయ్ కుమార్ అగర్వాల్ తెలిపారు.

Published : 12 Nov 2023 01:25 IST

## నాలుగేళ్లలో 1900 కొత్త ఉద్యోగాలు

### క్రిటికల్‌రివర్

ఈనాడు, హైదరాబాద్: సంస్థలకు డిజిటలీకరణ సేవలను అందించే క్రిటికల్‌రివర్ తన హైదరాబాద్ కేంద్రాన్ని విస్తరించనుంది. తయారీ రంగం, ప్రభుత్వ, ఆర్థిక, లాభాపేక్ష లేని సంస్థలు, హైటెక్ సాస్ సంస్థలకూ క్రిటికల్‌రివర్ సేవలను అందిస్తుంది. అమెరికా కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థ ఇక్కడ 600 మంది ఉద్యోగులతో కేంద్రాన్ని నిర్వహిస్తోంది. రాబోయే మూడు నుంచి నాలుగేళ్ల కాలంలో ఇక్కడి నుంచి 2,500 మంది నిపుణులు పనిచేస్తారని సంస్థ వ్యవస్థాపకుడు, సీఈఓ ఎం. అంజి రెడ్డి తెలిపారు. అంటే 1900 కొత్త ఉద్యోగాలు వస్తాయని అన్నారు. కొత్తగా ఐటీ హబ్‌లుగా మారుతున్న నిజామాబాద్‌లాంటి ద్వితీయ శ్రేణి పట్టణాలకూ తమ సంస్థను విస్తరించే ఆలోచన ఉందన్నారు. కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్, జెన్‌ఏఐ, సీఆర్‌ఎం తదితర నైపుణ్యాలున్న వారిని తీసుకోబోతున్నట్లు తెలిపారు. ప్రాంగణ నియామకాలకు ప్రాధాన్యం ఇస్తామని, వారికి అవసరమైన నైపుణ్యాలను తామే నేర్పిస్తున్నామని పేర్కొన్నారు. ఏఐ, మెషిన్ లెర్నింగ్ వల్ల ఉద్యోగుల పని సామర్థ్యాలు మరింత పెరుగుతాయని, కొత్త ఉద్యోగాలు ఎన్నో వస్తాయని తెలిపారు. తాము ఏటా 30-35 శాతం మేర వృద్ధి సాధిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకూ ఎలాంటి పెట్టుబడులూ తీసుకోలేదన్నారు. నాలుగైదేళ్లలో ఐపీఓకి వెళ్లే ప్రణాళికలున్నాయని తెలిపారు.